**ప్రపంచ జనాభా 675 కోట్లు. ఒక్కొక్కరం కనీసం ఒక మంచి పనిచేస్తే 675 కోట్ల మంచి పనులు జరుగుతాయి.**

**Website : WWW.World2015.org.**

**ఇది సంఘం, రాజకీయపార్టీ కాదు. 2015వ సం॥వరకు ప్రపంచాన్ని మార్చడమే మన లక్ష్యం. మంచి పనులు చేద్దాం, అందరికీ మంచి గురించి చెబుదాం. మంచి గురించి ప్రచారం చేద్దాం. మన ప్రపంచాన్ని మారుద్దాం. స్వేచ్ఛా ప్రపంచాన్ని స్థాపిద్దాం.**

కుల, మత రహిత సమాజమే ప్రపంచ శాంతికి శాశ్వత పరిష్కారం. అదే సమసమాజం, నవసమాజం.... అన్నీ.........

కులాలు, మతాలు లేని సరిక్రొత్త ప్రపంచాన్ని నిర్మిద్దాం. చేరండి - చేర్పించండి.

కులాల వల్ల దేశాలు, మతాల వల్ల ప్రపంచం సర్వనాశనమైపోతున్నది. డబ్బువల్ల జీవితాలు నాశనమవుతున్నాయి.

మొట్టమొదట మానవుడు పుట్టినప్పుడు, మానవజాతి ఆవిర్భావం జరిగినప్పుడు ఏ కులం లేదు. ఏ మతం లేదు. మరి ఇప్పుడు ప్రపంచంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి దేశాలన్నింటిలో జరుగుతున్నదేమిటి? మతాల గొడవలు, కులాల గొడవలు.ఇవి చాలా సంవత్సరాలుగా జరుగుతన్నవి. ఎక్కువ, తక్కువ అసమానతలతో సతమతమైపోతున్నాం. ఉగ్రవాదం, తీవ్రవాదం పెరిగిపోయింది. ఇలాగే ముందుకు వెళ్ళితే భవిష్యత్ ప్రపంచం ఎంత భయంకరంగా ఉంటుందో ఊహించుకుంటేనే భయం వేస్తోంది. కులాలు, మతాలు ఉన్నన్ని రోజులు ఎక్కువ, తక్కువ అసమానతలు ఉంటాయి.

మొదట మానవజాతి ఆవిర్భవించినప్పుడు.... ఆదిమ మానవులకు బట్టలు వేసుకోవడమే తెలియదు. వంట చేసుకోవడం తెలియదు. ఆకులు చుట్టుకున్నారు. క్రమ, క్రమంగా... పండ్లు తినే స్థాయి నుండి వంట చేసుకోవటం. వేటాడటం, వ్యవసాయం చేయటం, ఇండ్లు నిర్మించుకోవటం...... మొ॥గునవి అన్నీ నేర్చుకున్నారు.

రాజరిక వ్యవస్థ మొదలైంది. అంతరించింది. సాంఘీక శాస్త్రంలో మనం రాజులు, మహారాజులు, చక్రవర్తుల గురించి రాజరిక పరిపాలన గురించి చదువుకుని యున్నాము. రాజరికవ్యవస్థలో రాజులు, సామంతరాజులు, మహారాజులు, చక్రవర్తులు, మంత్రులు, సైనికులు, కవులు, దిగ్గజాలు.....సామాన్య (సాధారణ) ప్రజలు ఇదీ రాజరిక వ్యవస్థ. మొత్తంగా నియంతృత్వమే రాజ్యమేలింది.

రాజరిక వ్యవస్థ అంతరించిన తరువాత ప్రజాస్వామ్యవ్యవస్థ మొదలైంది. ఇప్పటికీ మనం (ప్రపంచ వ్యాప్తంగా) ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉన్నాం. పేరులో మార్పు తప్ప రాజరికవ్యవస్థకు, ప్రజాస్వామ్యవ్యవస్థకు పెద్దగా తేడా ఏమీ లేదు. అందులో రాజులు, మహారాజులు మొ॥గు వాళ్ళు ఉంటే ఇందులో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, ఎం.పిలు., ఎమ్.ఎల్.ఎ.లు ఉన్నారు. అందులో సైనికులు ఉంటే ఇక్కడ పోలీసులు ఉన్నారు. అందులో చెరసాలలు ఉంటే, ఇందులో జైళ్ళు ఉన్నాయి. అందులో గుర్రాలు ఉంటే ఇందులో అన్ని రకాల వాహనాలు ఉన్నాయి. ఆ వ్యవస్థలో ప్రజలు పన్నులు కట్టారు. ఈ వ్యవస్థలో కూడా ప్రజలు ఎన్నో రకాల పన్నులు కడుతున్నారు.

మానవజాతి ఆవిర్భవించినప్పుడు సమసమాజమే ఉండేది. అప్పుడు అందరూ సమానులే. రాను, రానూ కులాలు, మతాలు పుట్టాయి. మన ముందు తరాలవాళ్ళు కులాలు, మతాలను సృష్టించారు. వీటితోపాటు కుల వృత్తులను ప్రవేశపెట్టారు. కుల దైవాలు, మత దైవాలు కూడా సృష్టించబడ్డాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నదేమిటి ? కులాల గొడవలు, మతాల గొడవలు, పోరాటాలు... దేశాలతో పాటు ప్రపంచం సర్వనాశనమైపోతున్నది. మనముందు తరాల వాళ్ళు సృష్టించిన కులాలు, మతాల వల్ల కొట్టుకొని, కాల్చుకొని, విధ్వంసాలు సృష్టించుకుని చావడం అవసరమా ? మనుషులు పుట్టింది ఏదైనా సాధించడానికా లేక వృధాగా చావడానికా ?

చాకలి చేసే పనిని వాషింగ్‌మెషీన్ చేస్తున్నది. చాలామంది తమ ఇండ్లలోనే బట్టలు ఇస్త్రీ చేసుకుంటున్నారు. బట్టలు ఉతుక్కుంటున్నారు. గడ్డం కూడా చాలామంది తామే చేసుకుంటున్నారు. మాదిగలే చెప్పుల షాపులు, ఫ్యాక్టరీలు పెడుతున్నారా ? మంగళివాళ్ళే బ్యూటీపార్లర్‌లు పెడుతున్నారా ? కోమట్లు మాత్రమే కిరాణా షాపులు నడుపుతున్నారా ? రెడ్డిలు మాత్రమే వ్యవసాయం చేస్తున్నారా ? కులాలు, మతాలు పుట్టినప్పుడు బస్సులు, రైళ్ళు, విమానాలు, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు మొ॥గునవి లేవు. మరి వీటిని ఏ కులం వాళ్ళు నడపాలి ? ఏమతం వాళ్ళు ఆపరేట్ చేయాలి ? కొత్త కులాల్ని, మతాల్ని సృష్టిద్దామా ? ఒ‍కరు చేయాల్సిన పనిని మరొకరు చేస్తున్నారు. ఒకే పనిని చాలా మంది (అన్ని కులాల వాళ్ళు) చేస్తున్నారు. ఇంకా కులాలు, మతాలు ఎందుకు ? ఆలోచించండి !

మనుషుల జీవితకాలం వందేళ్ళు మాత్రమే. 500 సం॥లు, 1000 సం॥లు ఎవరూ బ్రతకరు. వంద సం॥లు కూడా ఎవరూ బ్రతకడం లేదు. ఎక్కువమంది 60-80 సం॥లు మాత్రమే జీవిస్తున్నారు. ప్రపంచంలో అన్నింటికంటే ఎక్కువ విలువైంది మనిషి ప్రాణమే. తను బ్రతుకుతూ, తన కుటుంబ సభ్యులందరితో, బంధువులతో, స్నేహితులతో హాయిగా కలిసి మెలిసి జీవించాలని ఎవరు మాత్రం కోరుకోరు ? హాయిగా జీవించడానికి మనిషికి అవకాశమే లేకుండా పోయింది. ఉగ్రవాదం, తీవ్రవాదం, ప్రపంచాన్ని సవాల్ చేస్తున్నాయి. హింసతో పెట్రేగి పోతున్నాయి. ఒకదేశం మరోదేశంపై ఏదో కారణంతో యుద్ధం చేయడమో, దాడులు చేయడం ద్వారానో అమాయక ప్రజల్ని దారుణంగా చంపుతున్నారు. ఈ హక్కును వాళ్ళకెవరు ఇచ్చారు ? ఇలా ఇంకెన్నాళ్ళు ? ఈ ప్రపంచం ఇలాగే ఇంకెక్కడికి వెళుతుంది ? ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదం, దేశవ్యాప్తంగా తీవ్రవాడం మాత్రమే మనల్ని పట్టి పీడిస్తున్న సమస్యలు అనుకుంటే పొరపాటు పడ్డట్టే. వీటికి తోడు రౌడీయిజం, ఫ్యాక్షనిజం, అవినీతి, స్వార్థం, లంచగొండితనం, హత్యలు, అత్యాచారాలు, వైట్‌కాలర్ నేరాలు, కుంభకోణాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, స్వార్థం, నేరాలు, ఘోరాలు, ఈవ్‌టీజింగ్, యాసిడ్‌దాడులు, భౌతికదాడులు, మాఫియా, ల్యాండ్ మాఫియా, మందు పాతరలు, ఎన్‌కౌంటర్లు..... ఇలా చెప్పుకుంటే వెళితే చాలా ఉన్నాయి. వీటన్నింటి మధ్యన మనిషి హాయిగా బ్రతకగలుగుతున్నాడా ? వీటన్నింటికి విరుగుడు కుల, మతరహిత సమాజమే. కులాలు, మతాలు అనేవి లేకుంటే నూటికి 99% సమస్యలు తీరినట్టే. అప్పుడు అందరూ సమానమే. అదే సమ సమాజం. నవసమాజం. అప్పుడే అందరికి సమానహక్కులు కల్పించబడుతాయి. సమన్యాయం అందుతుంది. ఉపాధి, ఉద్యోగ అవకాశం నుండి విద్య, వైద్యం వరకు అన్నియూ అందరికి సమానంగా అందుతుంది. ఎక్కువ, తక్కువ అసమానతలు ఉండవు.

ప్రజాస్వామ్య వ్యవస్థ అంటే... ప్రజలచేత ఎన్నుకోబడిన నాయకుల చేత ప్రభుత్వము ఏర్పరిచి, ఆ ప్రభుత్వము ద్వారా ప్రజల్ని పరిపాలించడం, పరిపాలనలో భాగంగా ప్రజలకు నిస్వార్థసేవ చేయాలి. ప్రజలకు కావల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలి........ మొదలగునవి అన్నీ ప్రభుత్వము చేయాలి.

ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న లోపాలవల్ల, లొసుగులవల్ల..... పరిపాలనలోని లోపాలవల్లనో, తప్పిదాలవల్లనో........ వివిధ కారణాలవల్ల ప్రపంచంలో ఒక్క "బిల్‌గేట్స్" ఉంటే కోట్లమంది "బిక్షగాళ్ళు" ఉన్నారు. ధనవంతులు, అపర కుభేరులవుతున్నారు. పేదవాళ్ళు నిరుపేదలు అవుతున్నారు. మధ్యతరగతి వారికి బ్రతకడం కష్టమై బతుకు బరువైంది. ప్రపంచంలో మూడుపూటలా తిండి దొరకని వాళ్ళు కోట్లల్లో ఉన్నారు. ఎందుకీ తేడా ? ప్రజాస్వామ్య వ్యవస్థలోని లొసుగులవల్ల, పరిపాలనలో లోపం, తప్పిదం వల్ల ప్రపంచం ఇలా తయారయ్యింది.

అభివృద్ధి అంటే కార్లు, బిల్డింగ్‌లు, రోడ్లు, టీ.వీ.లు, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు....... ఇవేనా ? కాదు. ప్రపంచంలో ఉన్న ప్రజలందరూ మూడు పూటలా కడుపునిండా తిని తమ కుటుంబాలతో ఎలాంటి బాధలు లేకుండా హాయిగా జీవించినప్పుడే నిజమైన అభివృద్ధి జరిగినట్టు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్నింటికంటే అత్యంత ముఖ్యమైనవి ఎన్నికలు (పవిత్రమైన ఎన్నికలు వివిధ కారణాలతో అపవిత్రమయ్యాయి). ఈ ఎన్నికల ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడుతాయి. ప్రజలందరూ ఈ ఎన్నికల ద్వారానే తమ భవిష్యత్‌ను మార్చుకోవడానికి అవకాశం ఉంది.

ఇక ఎన్నికలు అంటెనే కుల, మత, కుళ్ళు, కుటిల, కుట్రల రాజకీయాలు. కులాన్ని చూసి ఓట్లేస్తే మిగతా కులాల మాటేమిటి ? మతాన్ని చూసి ఓట్లేస్తే మిగతా మతాల సంగతేంటి ? రిజర్వేషన్ల గొడవలు ఎప్పుడూ ఉంటాయి. కుల,మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండాలంటారు. అగ్రవర్ణాల్లో పేదలు ఉన్నారు. తక్కువ కుల్లాల్లో ధనవంతులు ఉన్నారు. ఈ కులాలు, మతాల వల్ల మనుషుల యొక్క టాలెంట్ చచ్చిపోతున్నది. అందుకే ఈ కులాలు, మతాలు ఉండవద్దు. కానీ మనుషుల్ని నాలుగు వర్గాలుగా విభజించాలి. 1. ఉన్నోళ్ళు ( ఏ పని చేయకపోయినా బ్రతకగలిగే వాళ్ళు) 2. బాగా ఉన్నోళ్ళు (తరాలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి కలవారు) 3. లేనోళ్ళు (ఏదైనా పని చేస్తేనే బ్రతకగలిగిన వాళ్ళు) 4. ఏమీ లేనోళ్ళు (పని చేసనప్పటికీ బ్రతకడం కష్టం కాగలిగినవాళ్లు) ఇలా నాలుగు వర్గాలుగా విభజించి..... ప్రభుత్వ పథకాలు, ఫౌండేషన్‌లు, ట్రస్టులు, ప్రత్యేక శాఖను కేటాయించడం ద్వారా 3,4 వర్గాలను 1,2 వర్గాలుగా మార్చవచ్చు. అప్పుడు అందరూ ధనవంతులే. బిక్షగాళ్లు ఉండరు. అందరూ సమానులే. అదే సమసమాజం, నవసమాజం. కులాలు, మతాలు, ఎక్కువ, తక్కువ అసమానతలు లేని ప్రపంచం ఏర్పడటంతో పాటు నల్లధనం (బ్లాక్‌మనీ), బినామీ పేర్ల మీద ఉన్న ఆస్తులు అన్నీ కనుమరుగవుతాయి. విపరీతమైన అభివృద్ధి జరుగుతుంది.

వరకట్నాలు అంతరించిపోతాయి. ఆడ, మగ సమాన స్థాయిలో ఉంటారు. ఇప్పటివరకు కులాల్ని, మతాల్ని, డబ్బుల్ని చూసి పెళ్ళి చేసుకున్నారు. ఈ పాత పద్దతి భూస్థాపితమై మనుషుల్ని చూసి మాత్రమే పెండ్లి చేసుకుంటారు. అబార్షన్‌లు అంతరించిపోతాయి. ఆడపిల్లైనా, మగపిల్లాడైనా ఇద్దరిలో ఎవరు పుట్టినా ఒకటే అనే స్థాయికి ప్రజలు ఎదుగుతారు. లింగ నిర్ధారణకు అంతగా ప్రాముఖ్యతను ఇవ్వరు. సమాన హక్కులు, సమన్యాయం, సమాన విద్య, వైద్యం అన్ని.........అన్నీ.... అందరికి సమానస్థాయిలో అందుతాయి.

కంప్యూటర్‌ను వినియోగించే స్థాయివరకు ఎదిగినప్పటికీ ప్రజలకు కుల, మత కలహాలు తప్పకపోగా, తీవ్రస్థాయిలో పెరిగాయి. అందుకే కుల, మత రహిత ప్రపంచంకోసం పాటుపడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ప్రపంచ శాంతిని స్థాపించడం ద్వారా మన భవిష్యత్‌కు బంగారుబాటలు వేసుకోవడంతోపాటు, మన తరువాత తరాల వారియొక్క భవిష్యత్‌కు కూడా బంగారుబాటలు వేసినవాళ్ళం అవుతాము. సరికొత్త ప్రపంచాన్ని సృష్టించిన వాళ్ళం అవుతాము.

అన్నం వండాలంటే బియ్యాన్ని గంజులో వేసి, కడిగి, నీరుపోసి స్టౌపై గంజును పెడితే బియ్యం ఉడికి అన్నం అవుతుంది. కానీ కూర వండాలంటే నూనె, ఉప్పు, కారం, పసుపు, ఉల్లిగడ్డ, అల్లం, ఎల్లిగడ్డ, కూరగాయలు, కొత్తిమీర, మెంతి, మసాల..... మొదలగునవి అవసరం.

ఒక ఇల్లు కట్టుకోవాలంటే సిమెంట్, కంకర, ఇసుక, స్టీలు, మేస్త్రీలు, కూలీలు.... మొదలగు అవసరాలుంటాయి. సిమెంట్‌ను షాపులో కొనాలి. షాపు ఓనర్ స్టాకిస్టు నుండి తెప్పిస్తాడు. స్టాకిస్ట్ కంపెనీ నుండి తెప్పిస్తాడు. కంపెనీ నుండి లారీల్లో, ట్రక్కుల్లో సరఫరా చేయబడుతుంది. లారీకి డ్రైవర్ కావాలి. డ్రైవర్ శిక్షణ పొందినవాడై ఉండాలి. లారీ నడవాలంటే డీజిల్ కావాలి. డీజిల్.... బంకుల్లో లభిస్తుంది. బంకువాళ్ళు డీజిల్‌ను వేరేచోట నుండి తెప్పిస్తారు. లారీ కండీషన్‌లో ఉంటేనే, డ్రైవర్ జాగ్రత్తగా నడిపితేనే గమ్యాన్ని సురక్షితంగా చేరుతుంది. లారీకి ఆర్.సి, పర్మిట్, రోడ్ టాక్స్, డ్రైవర్‌కు డ్రైవింగ్‌లైసెన్స్ ఉండాలి. ఇవన్నీ కావాలంటే రవాణా శాఖ కార్యాలయానికి వెళ్ళాలి. అందులో అధికారులు ఉంటారు. వారికి చదువుకున్న తరువాతే ఉద్యోగం వచ్చి ఉద్యోగం చేస్తారు ఇలా చెప్పుకుంటే వెళితే......... చాలా పొడవు. అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. ఫ్యాక్టరీలో సిమెంట్ తయారు అవుతుంది. ఫ్యాక్టరీలో కార్మికులు, యంత్రాలు పని చేయాలి. ఫ్యాక్టరీ పెట్టాలంటే గవర్నమెంటు పర్మిషన్ కావాలి. ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటారు. ఎన్నికలు జరగాలి. ప్రజలు ఓటు వేయాలి. (చివరకు ఏదైనా ప్రజలదగ్గరకే వస్తుంది).

ప్రపంచంలో ఉన్న సమస్యలన్నీ కులాలు, మతాలు, డబ్బుతో ముడిపడి వున్నాయి. మూలాల్ని పెకిలించాలన్నదే నా లక్ష్యం. కులాలు, మతాలు లేని హింసలేని శాంతియుతమైన ప్రపంచాన్ని స్థాపించడానికి ముందడుగు వేశాము.

అనతి కాలంలోనే లక్షలు, కోట్ల సంఖ్యలో ప్రజలు మాతో కలుస్తారని ఆశిస్తున్నాం. మేము ఎంత బలంగా తయారయితే అంతగా (అదే స్థాయిలో) కులాలు, మతాలు అంతరించినట్లే కదా !

అందరికీ ఒక మనవి. కంటికి కనపడని దేవునికి మ్రొక్కుతున్నారు. హుండీల్లో వేలు, లక్షలు, కోట్ల రుపాయలు వేస్తున్నారు. అదే మంచి మనసుతో మీ కళ్ళెదురుగా ఉన్నటువంటి, మీతో పాటే సమాజంలో బ్రతుకుతున్న పేదవారికి, రోగులు, వృద్ధులు,వికలాంగులు మొ॥గువారికి సహాయం చేస్తే మీరే నిజమైన దేవుళ్ళు. మిమ్మల్నే ప్రజలందరూ దేవుళ్ళులా కొలుస్తారు. దేవుడు ఎక్కడోలేదు. మనషుల్లోనే ఉన్నాడు. మంచి మనసులో ఉన్నాడు. ప్రతి మంచిలో ఉన్నాడు. దేవుడు కోరుకునేది మంచితనం. మంచిగుణం. మంచి మార్పు అంతేగాని చెడును, హింసను కోరుకోడు.

నేను ఎందుకు మారాలి ? ఎంతకీ మారను అనుకుంటే మారడం కష్టం. నేనెందుకు మారకూడదని అనుకుంటే మార్పు తథ్యం. ఒక్కరిని చూసి కొంతమంది మారుతారు. కొంత మందిని చూసి చాలామంది మారుతారు. చాలా మందిని చూసి అందరూ..... ప్రపంచం మొత్తం మారుతుంది.

ప్రపజంలో 675 కోట్ల జనాభా ఉన్నది. ఒక్కొక్కరు కనీసం ఒక్కొక్క మంచి పనిచేస్తే 675 కోట్ల మంచి పనులు జరుగుతాయి. ప్రపంచ శాంతి కోరుకునే వాళ్ళందరూ ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు, సభలు, సమావేశాలు, బస్సులు తగులబెట్టడాలు, విధ్వంసాలు, రోడ్డులకెక్కడం, మొదలగునవి ఏవీ చేయనవసరం లేదు. మీ పేరు రిజిష్టర్ చేసుకోండి. మంచి పనులు చేయండి. మార్పు అనేది ఎవరో ఒకరితో, ఎక్కడో ఓ చోట, ఏదో ఓరోజు మొదలు కావాల్సిందే. కోటి అడుగులు వేయలన్నా ఒక్క అడుగుతోనే మొదలు పెట్టాలి. ఈ మార్పు నాతో మొదలయ్యింది. నేను వేసిన ఈ బాటలో అందరూ నడస్తూ, నాకు అండగా ఉంటారని ఆశిస్తున్నాను.

**ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలన్నింటికీ మూలాలు కులాలు, మతాలు, డబ్బు. కులాలు, మతాలు, డబ్బు. ఈ మూడింటివల్ల క్రిందివి అన్నియూ ఉత్పన్నమయ్యాయి.**

అవినీతి, అక్రమాలు, అరాచకాలు, అంటరానితనం, అన్యాయం, అహంకారం, ఆకలి, అప్పులు, ఆత్మహత్యలు, అల్లర్లు, అశాంతి, ఆశ, అత్యాశ, అశ్రద్ధ, అత్యాచారాలు, అబార్షన్‌లు, అడుక్కోవడం, అసత్యం, అనాసక్తి, అక్రమార్జన, అల్లకల్లోలాలు, అందోళనలు, అసంతృప్తి, అభద్రత, అసౌకర్యం, అయోమయం, అక్రమ ఆస్తులు, అక్రమ సంపాదన, అప్రతిష్టపనులు, ఆస్తి నష్టాలు, అసహనం, అణగదొక్కడం, ఆటవిక చర్యలు, అనాలోచిత చర్యలు, అనాగరికపోకడలు, ఎదురుదాడులు, ఎక్కువతక్కువఅసమానతలు, భౌతికదాడులు, బిక్షాటన, బ్లాక్‌మనీ, బినామీఆస్తులు, బంద్‌లు, బైఠాయింపులు, భూ కబ్జాలు, భయాలు, భాషాభిప్రాయభేదాలు, చావులు, చెడు అలవాట్లు, చెడుబుద్ధి, చెడుపనులు, చెడు ఆలోచనలు, దాడులు, దౌర్జన్యాలు, దారుణాలు,ధర్నాలు, దోపిడీలు, దుర్వినియోగం, దురాశ, దురలవాట్లు, దగాకోరుతునం, దొంగతనం, ధననష్టం, దురాలోచనలు, దుష్టచర్యలు, దుర్మార్గాలు, ఈవ్‌టీజింగ్, ఈర్ష్య, ఎన్‌కౌంటర్లు, ఫ్యాక్షనిజం, గర్వం, గందరగోళం, గుండాయిజం, గృహహింస, ఘోరాలు, హింస, హత్యలు, జాతులు, జాతివైరాలు, జాత్యహంకారం, కొట్లాటాలు, కాల్చివేత, కుంభకోణాలు, కులకలహాలు, కలహాలు, కుళ్ళు, కుటిలత్వం, కుతంతాలు, కుట్ర, కష్టాలు, కులరాజకీయాలు, కుళ్ళురాజకీయలు,కుట్రలరాజకీయాలు, లూటీలు, లంచగొండితనం, ల్యాండ్‌మాఫియా, మాఫియా, మత విధ్వంసం, మందుపాతరలు, మోసం, మతకలహాలు, మూఢనమ్మకాలు, మనుషుల మధ్య కలహాలు, మానసిక హింస, మొండివైఖరి, మతరాజకీయాలు, మదం, మత్తు, మానభంగం, నక్సలిజం, నేరాలు, నిరుద్యోగం, నిరాశ, నిర్లక్ష్యం, నిస్పృహ,నీచబుద్ధి, నీచరాజకీయం, నిషా, నిరంశకుత్వం, ఓర్వలేనితనం, పగ, ప్రతికారం, పేల్చివేతలు, పైశాచికత్వం, పేదరికం, పాపాలు, పొగరు, ప్రాణ నష్టం, ప్రాంతీయవిబేధాలు, రౌడీయిజం, ర్యాగింగ్, రాస్తారోకోలు, రియల్‌ఎస్టేట్‌మోసాలు, రోదనలు, స్వార్థం, స్కాంలు, సభలు, సమావేశాలు, స్వప్రయోజనం, స్వలాభం, సంఘాలు, సమితిలు, సంస్థలు, స్వార్థరాజకీయం, శత్రుత్వం, శవరాజకీయాలు, స్వార్థరాజకీయలు, శాడిష్టుతనం, తీవ్రవాదం, తెగల వైరాలు, తిరుగుబాటు, తెగలు, తప్పులు, తప్పుడుపనులు, తప్పుడు ఆలోచనలు, తప్పుడు నిర్ణయాలు, అధికార వాంచ, అధికార వ్యామోహం, అధికార దాహం, అధికార దుర్వినియోగం, అధికారమదం, పదవీ వ్యామోహం, పదవీ కాంక్ష, పదవి పిచ్చి పదవులు, అధికారాలు, ఉగ్రవాదం, విధ్వంసాలు, వరకట్నాలు, వైరం, విలువలేమి, వెనుకబాటుతనం, వర్గాలు, విశృంఖలత్వం, వేదన, వేధింపులు, వ్యసనాలు, వ్యబిచారం, వైట్‌కాలర్ నేరాలు, యాసిడ్ దాడులు, బాంబు దాడులు, యుద్ధాలు, ద్వేషం, విద్వేషం, మతవిద్వేషం, కోపం, అసూయ, తగాదాలు, తన్నులాటలు, ఆధిపత్యం, పోరు, కుటుంబ కలహాలు..... మొదలగునవి. ఇలా చెప్పుకుంటూ, వ్రాసుకుంటూ వెళ్ళితే చాలా పొడవు. పైవాటన్నింటివల్ల ప్రజలు హాయిగా జీవించలేకపోతున్నారు. పై వాటిని అన్నింటినీ అంతం చేయాలంటే... ఒక్కొక్క దానిని అంతమొందించటం అసాధ్యం. వీటియొక్క మూలాల్ని పెకిలించాలి. వీటి మూలాలు కులాలు, మతాలు, డబ్బు. ఇంకొక్కటి మాత్రం మిగిలిపోతుంది. అదేమంటే విచ్చలవిడి శృంగారం. ఇది మనసుతో, శరీరంతో ముడిపడి ఉన్నది. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా అరికట్టవచ్చును. కఠినమైన చట్టాలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నది. ఈ రెండు మార్గాల ద్వారా విచ్చలవిడి శృంగారాన్ని అరికట్టవచ్చును.

కులాలు, మతాలు, డబ్బు (వేర్లు, కాండము, కొమ్మలు) అనేవి విష వృక్షము లాంటిది. వీటి ద్వారా ఉత్పన్నమయినవన్నీ కూడా విషపుఆకుల లాంటివి. (అవినీతి, అక్రమాలు, అంటరానితనం, అన్యాయం..... మొదలగునవన్నియూ విషపు ఆకులలాంటివి) ఒక ప్రక్కనున్న ఒకొక్క ఆకును తెంపుకుంటూ మరొ ప్రక్కకు వెళితే ముందు తెంపేసిన స్థానంలో క్రొత్త ఆకులు మళ్ళీ పుట్టుకొస్తాయి. ఆకులు తెంపడం చాలా రిస్క్. తక్కువ సమయంలో తక్కువ కష్టంతో మహా వృక్షాన్ని కూకటి వేర్లతో సహా పీకేయవచ్చు. విచ్చలవిడి శృంగారం అనేది విషవృక్షములోని కాండము నుండి కారే విషపు పాల లాంటది. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ అనేది విషపు ఫలాలు లాంటివి.

డబ్బుతో మమేకమైనటువంటి కుల,మత,కుళ్ళు, కుటిల, కుట్రల రాజకీయ పోకడలతో కూడినటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థను మనుమంతా కలిసి మారుద్దాం. 2015 వ సంవత్సరము లోగా మన ప్రపంచాన్ని మారుద్దాం. స్వేచ్ఛా ప్రపంచాన్ని స్థాపిద్దాం.

ఈ వెబ్‌సైట్‌ను ఎందుకు ప్రారంభించానంటే........ నేను 2004 సం॥లో ఒక సినిమా స్క్రిప్టును వ్రాశాను. టైటిల్ పేరు World- 2015. చాలా వ్రాశాను. వాటిల్లో ఇది ఒకటి మాత్రమే. ఈ World-2015ను ఎందుకు వ్రాశానంటే..........

వ్రాయకముందు ఎప్పుడూ ఈ ప్రపంచం గురించే ఆలోచించేవాడిని. ప్రపంచం నాకు ఏమిచ్చింది అని గాకుండా ఈ ప్రపంచానికి నేను ఏమి చేశాను ? అని ప్రశ్నించుకునేవాడిని. భవిష్యత్ భయానక ప్రపంచాన్ని తలుచుకొని తీవ్ర స్థాయిలో బాధపడేవాడిని. ముందుముందు ప్రపంచంలో ఏలాంటి భయానక పరిస్థితులు ఏర్పడుతాయో అని భయమేసేది. ఈ ప్రపంచాన్ని మార్చాలనుకున్నాను. World- 2015 అనే పేరుతో సినిమా స్రిప్టును వ్రాశాను. స్టోరీ, స్రేన్‌ప్లే, డైలాగ్స్, సాంగ్స్ అన్నీ నేనే వ్రాశాను. ఈ స్రిప్టులో ప్రపంచాన్ని మార్చి చూపించాను. ఈ స్రిప్టును టాలీవుడ్ హీరో గారిని హీరోగా ఊహించుకుని వ్రాశాను. ఈ స్రిప్టును తనకి ఉచితంగా ఇద్దామని ఎంత ప్రయత్నించినప్పటికీ తనని కలవటం వీలుకాలేదు. ఈ రోజు వరకు కూడా నాకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా దొరకలేదు. నేను దురదృష్టవంతుని. భారతదేశంలో (ఇండియా) అర్హతకల వారికి అవకాశం దొరకదు. World-2015 సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరికీ చూపించడం ద్వారా ఈ ప్రపంచాన్ని మారుద్దామనుకున్నాను.

World-2015 స్టోరీ ఏమిటనగా..... ఒకప్పుడు రాజరికవ్యవస్థ, ప్రస్తుతం ప్రజాస్వామ్యవ్యవస్థ, మరి 2015లో ? ఫ్రీ వరల్డ్. (స్వేచ్ఛా ప్రపంచం) అన్నీ ఉచితం. అందరూ జీతం తీసుకోకుండానే పని చేస్తారు. తమకు కావాల్సిన ప్రతీదీ ఉచితంగా పొందుతారు. ఏదీ కూడా డబ్బులు ఖర్చుపెట్టి కొనుక్కోవడం ఉండదు. మనుషులంగా ఒక్కటే. ప్రపంచమంతా ఒక్కటే. దేవుడూ ఒక్కడే. కులాలు, మతాలు, డబ్బు, పదవులు, అధికారం, రాజకీయ నాయకులు, ఎక్కువ, తక్కువ అసమానతలు లేని సమసమాజాన్ని వ్రాశాను. ప్రజలందరూ సమానమే. ఇదే World-2015.

ఈ World- 2015 స్రిప్టులో చాలా అసాధ్యాల్ని సాధ్యమే అని నిరూపించాను. ప్రపంచంలో ఇప్పటివరకు ఏ సినిమాలో లేని ప్రత్యేకతలు ఈ World- 2015 స్రిప్టులో ఉన్నాయి. దీనిలోని ప్రత్యేకతలతో "గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్" వారికి అప్లికేషన్ పెట్టుకున్నాను. అగ్రిమెంట్ చేసుకున్నాను. నాకు క్లెయిమ్ ఐ.డి. 196621, మెంబర్‌షిప్ ఐ.డి.175080 ఇచ్చారు. ఇలాంటి అంశాన్ని "గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్"లో పొందుపరచలేదట. కానీ వాళ్ళు నాకొక ఆసక్తికరమైన ఉత్తరాన్ని పంపించారు. దీనిని ఒక "గిన్నీస్ వరల్డ్ రికార్డు"గా అంగీకరించజాలమని, నీకు తెలియపరచటానికే మేము భయపడుతున్నాము. అని ఆ ఉత్తరములో ఉన్నది. ఆ ఉత్తరాలన్నింటినీ ఈ వెబ్‌సైట్‌లో పొందుపరిచాము.

నాకు సినిమా రంగంలో అవకాశం దొరకలేదు. కనీసం అపాయింట్‌మెంట్ కూడా దొరకలేదు. నాలో ఉన్న కసి, పట్టుదల ఎన్నోరెట్లు పెరిగాయి. సినిమా ద్వారా గాకుండా నిజంగానే నేనే ఎందుకు ఈ ప్రపంచాన్ని మార్చకూడదు అనుకున్నాను. ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించాను. 2015వ సంవత్సరము వరకు ఈ ప్రపంచాన్ని మార్చుతాను.

ఆలోచించండి ! మంచి నిర్ణయం తీసుకోండి. మంచి పనులు చేయండి. చరిత్రలో మంచి వాళ్లుగా మిగిలిపోండి. పుట్టినప్పుడు మనవెంట ఏమీ తీసుకురాలేదు. చనిపోయేటప్పుడు కూడా మనతోపాటు దేనినీ తీసుకునివెళ్లలేము. డబ్బు, పదవులు, హోదా, ఆస్తిపాస్తులు అశాశ్వతం. కీర్తి, ప్రతిష్టలు, పేరు ప్రఖ్యాతులు శాశ్వతం. రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, ధనవంతులు, భూస్వాములు..... మొదలగు వారందరూ కూడా ప్రతిరోజు ఎంతో డబ్బును వృదాగా ఖర్చు పెడుతున్నారు. పేదలు, రోగులు, వృద్ధులు, అనాధలు మొదలగు వారికోసం మంచి మనసుతో ఎంతో కొంత ఖర్చుపెట్టాలని కోరుతున్నాము.

మనం తినే తిండి, వేసుకునే డ్రెస్సులు, చెప్పులు, ఫోన్లు, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, మనం వాడే ప్రతీ వస్తువు, వాహనాలు, పెన్ను నుండి పుస్తకం వరకు, నివసించే ఇంటి నుండి మనం ఉపయోగించే దేనినైననూ ఎవరికి వారే స్వంతంగా తయారు చేసుకోలేరు. ఇతరులు తయారు చేయాలి. అందరూ ఏ బాధా లేకుండా హాయిగా బ్రతకగలిగినప్పుడు ప్రపంచం బాగుంటుంది. అందరూ హాయిగా బ్రతకాలంలే సమస్యలకు కారణమైనటువంటి మూలాల్ని పెకిలించాలి. అన్నింటికి మూలాలు కులం, మతం, డబ్బు.

ప్రపంచం మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనేవి అత్యంత ముఖ్యమైనవి. రాజకీయనాయకులు తాము గెలిచి అధికారం చేపట్టడం కోసం, పదవులు పొందడం కోసం ప్రచారం పేరుతో బహిరంగ సభల పేరుతో.. మొదలగు వాటి ద్వారా కోట్లాది రుపాయలు (మిలియన్ & బిలియన్స్ ఆఫ్ డాలర్స్) వృదా ఖర్చు చేస్తున్నారు. గెలిచిన తరువాత ప్రమాణస్వీకారాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజల డబ్బును ఖర్చు చేస్తున్నారు. ఈ డబ్బును పేదరికం కోసం ఖర్చుపెడితే పేదరికాన్ని నిర్మూలించవచ్చును. నిరుద్యోగం కోసం ఖర్చుపెడితే నిరుద్యోగాన్ని నిర్మూలించవచ్చును. వృధా ఖర్చు విషయంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలందరూ ఆలోచించాలని కోరుతున్నాము. దీనిని ప్రజలంతా వ్యతిరేఖించాలి.

**లక్ష్యం :** 2015వ సం॥లోగా లేదా 2015వ సంవత్సరము వరకు ఈ ప్రపంచాన్ని పూర్తిగా మార్చాలి. కుల, మత రహిత ప్రపంచమే మన లక్ష్యం. అదే సమానసమాజం, నవసమాజం.. అన్నీ... అప్పుడే సమన్యాయం, సమానత్వం, సమాన హక్కులు, విద్య, వైద్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల వరకు అన్నీ అందరికీ సమానంగా అందుతాయి. బాధలు తొలగిపోయి ప్రజలు అందరూ హాయిగా బ్రతుకుతారు. అదే స్వేచ్ఛా ప్రపంచం.

**సేవా కార్యక్రమాలు:** రక్తదానం, నేత్రదానం, అన్నదానం, విద్యాదానం, వైద్యదానం, వస్తుదానం, డబ్బుదానం, వస్తువుల దానం మరియు అనాథాలు, వృద్ధులు, రోగులు, వికలాంగులు మొదలగు వారికి ఏదైనా సహాయం లాంటివి చేద్దాం. శక్తి సామర్థ్యాల మేరకు ఏమీ ఆశించకుండా నిస్వార్థసేవ చేద్దాం. మన ప్రపంచాన్ని మార్చుదాం.

1. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలలో మన వెబ్‌సైట్‌లో రిజిష్టర్ కాబడిన వారెవరైననూ ఏమైనా మంచిపని చేసినా, సేవ చేసినా ఆ వివరాలు, ఆధారాలు ఈ-మెయిల్ ద్వారా పంపిస్తే వారియొక్క పేరు, వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరుస్తాం. మన వెబ్‌సైట్ తరపున తమ పేరుతో వ్యక్తిగతంగా నిస్వార్థంగా (సేవ మరియు మంచిపని ఏదైననూ) చేయాలి.
2. **వ్యక్తిగత ప్రచారం:** మన వెబ్‌సైట్ గురించి, లక్ష్యాలు, సేవా కార్యక్రమాలు, మొదలగు వాటి గురించి కరపత్రాలు, వాల్ పోస్టర్లు, పుస్తకాలు, పత్రికలు, టి.వి. ఛానల్స్‌లలో ప్రకటనలు ఇవ్వడం మొదలగు వివిధ రకాలుగా మన వెబ్‌సైట్ తరపున తమ పేరుతో ప్రచారం చేసేవారు, తమ పూర్తి వివరాలు, అధారాలు ఈ-మెయిల్ ద్వారా పంపిస్తే వారి గురించి వెబ్‌సైట్‌లో పొందుపరుస్తాం.
3. కుల, మత రహిత ప్రపంచం, సమసమాజం, నవసమాజం, (కులాలు, మతాలు వద్దనుకునేవాళ్ళు) కోరుకునే వాళ్ళు మీ పేరును రిజిష్టర్ చేసుకోండి.
4. వయసుతో సంబంధం లేదు. ఒక కుటుంబ యజమాని తన కుటుంబ సభ్యులందరినీ చేర్పించవచ్చును.

వ్రాసినవారు

జంగ చంద్రారెడ్డి (వెబ్‌సైట్ ఫౌండర్)